నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
# జనగామ
మంగళవారం 31 అక్టోబర్ 2023 TUESDAY, OCTOBER 31, 2023 | JANAGAON | పేజీలు : 12 PAGES

# అరాచకం పెట్టేది కాంగ్రెస్.. అభివృద్ధి చేసేది బీఆర్ఎస్



మాన్‌సింగ్ తండాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే రాజయ్య

- సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో ప్రగతి వేగవంతం
- కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలను ప్రజలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- నర్మెట మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, తండావాసులు
- ప్రచారంలో పాల్గొన్న ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

3లో




తొర్రూరు మండలంలో గ్రామాల వారీగా బీఆర్ఎస్ శ్రేణులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు, చిత్రంలో మంత్రి సత్యవతిరాథోడ్, బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి నూకల నరేశ్‌రెడ్డి, తదితరులు

# స్కాములా.. స్కీములా..?

*అవినీతి కాంగ్రెస్ కావాలా.. పథకాల బీఆర్ఎస్ కావాలా..?*

- హామీలన్నీ నెరవేర్చిన ఏకైక నాయకుడు కేసీఆర్
- మూడు గంటలకు మించి కరెంటొద్దంటున్న హస్తం పార్టీ
- ఆ పార్టీ వస్తే అరిగోస పడుతం
- 24 గంటల కరెంటిస్తున్న కేసీఆర్
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పౌరసత్వం లేని వాళ్లకు ఈ ప్రాంతంలో ఓటడిగే హక్కుందా?
- ప్రజల కష్టసుఖాల్లో వెంట నడుస్తున్న ఎర్రబెల్లి
- ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మంత్రి సత్యవతిరాథోడ్

8

స్కాములు చేసిన కాంగ్రెస్ కావాలో.. స్కీములు అందిస్తున్న బీఆర్ఎస్ పాలన కావాలో ప్రజలు ఆలోచించాలని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలతో సోమవారం ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ హస్తం పార్టీ మూడు గంటలకు మించి కరెంటొద్దంటున్నదని, ఆ పార్టీ వస్తే అరిగోస పడుతమని అన్నారు. 24 గంటల కరెంటిస్తూ, అన్ని హామీలను నెరవేర్చిన ఏకైన నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. పౌరసత్వం లేని వాళ్లకు ఈ ప్రాంతంలో ఓటడిగే హక్కుందా అని మంత్రి సత్యవతిరాథోడ్ ప్రశ్నించారు. ప్రజల కష్టసుఖాల్లో వెంట నడుస్తున్న ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

*- తొర్రూరు, అక్టోబర్ 30*

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా



తిడుగులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

- నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా
- సీఎం కేసీఆర్ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి
- జఫర్‌గఢ్ మండలం సాగరం, తిడుగులో పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశాలు

7

# తగ్గేదే లేదట..!

*పోటీలోనే ఉంటామంటున్న భంగపాటు నేతలు*

- అసంతృప్తి సెగలతో కాలుతున్న కాంగ్రెస్సు
- పశ్చిమంలో నేనే : జంగా
- వర్ధన్నపేట టికెట్ నాదే : నమిండ్ల
- అసంతృప్తిలోనే ఇనుగాల, ఎర్రంరెడ్డి
- వరంగల్ తూర్పు, మానుకోటలోనూ ఇదే తీరు
- హుస్నాబాద్‌లో స్వతంత్రంగా పోటీకి అల్గిరెడ్డి సిద్ధం!?



IV

కాంగ్రెస్‌లో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు పోటీలో తగ్గేదే లేదని తెగేసి చెబుతున్నారు. ఆ పార్టీ రెండో జాబితా వెలువడినకాన్నుంచి అసంతృప్తితో రగిలిపోతున్న ఆశావహులు, పార్టీ పెద్దలు బుజ్జగించినా ససేమిరా అంటున్నారు. ఇన్నాళ్లు పార్టీ కోసం పని చేసిన తమను కాదని, అప్పటికప్పుడు చేరిన వారికి పెద్దపీట వేయడంపై తీవ్రంగా మండిపడుతున్నారు. తమ అనుచరులు, కార్యకర్తలతో సమావేశమవుతూనే భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. వరంగల్ పశ్చిమం నుంచి జంగా రాఘవరెడ్డి, హుస్నాబాద్ నుంచి అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పోటీలో ఉండేందుకే నిర్ణయించుకున్నారు. మరోవైపు వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, మహబూబాబాద్ నియోజకవర్గాల్లోనూ అసంతృప్త నేతలు కాంగ్రెస్‌తో అంటీముట్టన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు.

*- వరంగల్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# ధాన్యం సేకరణ షురూ..

- వానకాలం సీజన్ లక్ష్యం 2.30 లక్షల మెట్రిక్ టన్నులు
- జిల్లాలో 171 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు
- కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం.. హెల్ప్‌లైన్ నంబర్ 6303928718

2

బచ్చన్నపేట మండలం నారాయణపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

